The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) SATURDAY 24-12-32

ఒకవారము తరువాత ప్రాతపత్రికకోరినచో దాని వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౪ అంగీరస సం॥ మార్గశిర బ॥ ౧౨ శనివారము ౨౧-౩-౧౩౪౨ ఫ॥ { సంచిక ౭౪

సనాతనుల యాందోళనము

గురువయ్యూరు దేవాలయప్రవేశమును హరిజనులకు సంపాదించుటకు సంస్కర్తలు అప్రాంతపు గ్రామములలో ఉపన్యాసములిచ్చుచు ప్రచారము చేయుచుండుటచేత సనాతనుల హృదయములు కలవరపడుచున్నవి. అందువల్ల వారు ప్రతిప్రచారమును చేయదలచినారు.

వర్ణాశ్రమ స్వరాజ్యసంఘమువారు డిశంబరు ౧౮ వ తేదినాడు విశేషాధివేశనమును గురువాయూరులో జరిపెదరు. ఈసంఘముతరపున శ్రీజగద్గురు శంకేశ్వర పీఠాధిపతి శంకరాచార్యులు, శ్రీవల్లభాచార్య సంప్రదాయ పీఠాధిపతులు, మొదలగు గురువులు డిశంబరు ౭ వ తేదినాడు బొంబాయి లో బయలుదేరి పూనా, సతారా, బెల్గాం, ధార్వాడ నగరములలో ప్రచారము చేయుచు నవంబరు ౨౭ వ తేదినాటికి గురువాయూరు చేరెదరు. హరిజన దేవాలయ ప్రవేశము సమ్మతమాయను ప్రశ్నను నిర్ణయించుటకు గాను అఖిలభారత వర్ణాశ్రమ విద్వత్పరిషత్తుకూడ జరుపబడును. మదరాసునుండి యుం. కె ఆచార్యగారు యీ సందర్భముననే గురువయ్యూరు వెళ్లియున్నారు.

మరియొకరు సనాతనులకు ఒక హెచ్చరిక చేయుచున్నారు. సవర్ణు లుపయోగించు దేవాలయములలోని కష్టసుఖములను రానిగప్పట అశాస్త్రీయమనియు దేవాలయ ప్రవేశ సత్యాగ్రహమును రూపుమాప చేయుచున్న యాందోళనమును రూపుమాపుటకు గాంధీగారి యభినందనము తెలుపుచున్నామనియు టెలిగ్రాములను జామొరిను గారికి పంపవలెనని సనాతనులకు బోధించుచున్నారు.

డిశంబరు ౪ వ తేదినాడు సాయంకాలము కాంచీపురములో వరదరాజస్వామి గుడిలో విద్వత్పరిషత్తు జరిగెను. రాజగోపాలాచారిగారి ప్రచారము విమర్శింపబడెను. స్వరాజ్యకక్షి వారు మత కార్యములందు శాసనసభ ప్రతినిధులు గారని యు, ఆచారవిరుద్ధముగ పంచమ దేవాలయ ప్రవేశమును శాసనము చేయుటకు ప్రభుత్వము కారణమొసంగరాదనియు, తీర్మానింపబడెను.

ఊళ్లమీద జరిమానాలు

చిటగాంగులో విధించిన జరిమానా వసూలు చేయుటకు పోలీసు వారు డిశంబరు ౧౧ వ తేది ఉదయమున పట్టణము లో రాకపోకలను నిషేధించినారు. పట్టణములో సభలను జరుపరాదనియు కట్టుదిట్టము చేసినారు.

మిద్నాపూరు జిల్లాలోని పల్లెలలో జరిమానాలు వసూలు చేయుటకు వారిని నిర్బంధించి ౩౦౦ రూ జరిమానా విధించిరి.

భారతదేశము—దేశాంతర విజయములు

—

సుమాత్రాద్వీపము

—

(మాదేమండ రామారావుగారు)

[illegible]

మొదటినుండియు హిందూదేశ ... ఇతర దేశములతో సన్నిహితమగు సంపర్కమును కలిగియుండలేదనియు, భారతీయులు కూపమండూకములవలె నివసించుచుండి, సాహసము లేక సామ్రాజ్యములను స్థాపించి యితర జాతీయులవలె దేశాంతరములలో విజయముల నందలేదనియు పలువురయభి ప్రాయమైయున్నది. మధ్యఆసియా, చైనా, జపాన్, జావా, బోర్నియో మున్నగు ప్రదేశములలో నటీవల దొరకిన చారిత్రక సామగ్రినుండి పైయభిప్రాయము సరియైనది కాదనియు, చైనా జపాన్ మున్నగు దూరదేశములలోగూడ భారతీయులు [illegible] నాగరికతను [illegible] జావా మున్నగు ద్వీపములందును, ఇండోచైనాలోను హిందూరాజ్యములు వర్ధిల్లినవనియు తెలియుచున్నది. భారతదేశముయొక్క యీ దేశాంతర విజయముల చరిత్రను చెప్పవలెనని [illegible] సుమాత్రాద్వీపము [illegible] సంక్షిప్తముగ [illegible]

సుమాత్రా ప్రశంస

[illegible] సుమాత్రాద్వీప ప్రశంసగలదు. శ్రీమద్రామాయణమున సీతాన్వేషణార్థము వానరులనంపుచు సుగ్రీవుడు [illegible] గంగా [illegible] బంగారపు [illegible] సువర్ణద్వీపమును [illegible] [illegible] బర్మాదేశమును [illegible] [illegible] సువర్ణద్వీపమున [illegible] [illegible] శ్రీవిజయరాజ్యము [illegible] హిందూదేశమునకు [illegible] శ్రీవిజయరాజ్య ప్రశంసగలదు [illegible] హిందూదేశమునందలి నాగపట్టణములో [illegible] రాజేంద్రచోళుడు సుమాత్రాద్వీపముపై [illegible] విశేషముగా [illegible] రాజేంద్రచోళుడు [illegible] [illegible] సువర్ణద్వీప [illegible] [illegible] కాలమునుండి [illegible] [illegible] [illegible] సుమాత్రా [illegible] [illegible] సంబంధము [illegible] తెలియుచున్నది.

అఖిలభారత ఆయుర్వేద ప్రదర్శనములలో స్వర్ణపతకము లొసగబడినది.

బలహీనులు, వృద్ధులు స్త్రీలు బాలురు సేవించతగిన బలవర్ధకమగు ఆయుర్వేద ఔషధములు

జాండు ZANDU

జాండు ద్రాక్షాసవ

రుచికరమై శరీరమునకును, మెదడునకు బలమిచ్చును.

జాండు అశోకారిష్ట

స్త్రీల ఆర్తవదోషములకు వజ్రాయుధము వంటిది.

జాండు బాల శూలార్క

పిల్లలరోగముల కన్నిటికిని సంజీవివంటిది. నిరపాయ రుచికరమైనది. ప్రతియింట నుండతగినది.

జాండు కేసరిజీవక్

సువాసనగలిగి రుచికరమైనది. ఎంతబలహీనునికైనను నూతన జీవిత మొసగును.

జాండు ఆయుర్వేద వైద్యశాల లిమిటెడ్ బొంబాయి

నైజాంరాజ్యపు జోన్ ఏజంటు } సి. మూల్‌చంద్ స్టేషన్ రోడ్డు సికింద్రాబాద్

సబుఏజంట్లు:— ఎం. పి. [illegible] సికింద్రాబాదు.

మోహన్ [illegible] హైదరాబాదు.

[illegible] జగన్నాథ [illegible] హైదరాబాదు.

సి. [illegible] చార్మినార్ హైదరాబాదు.

వైద్యవిద్వాన్ శాస్త్రుల సి. నరసింహారావు హనుమకొండ

నైజామురాజ్యమందు సబు ఏజంట్లు కావలెను. [illegible] తెలియజేయబడును. [illegible] కోరినవారికి ఉచితము. జోన్ ఏజన్సీయందు [illegible] అనుభవముగల రాజవైద్యులు, రోగులను పరీక్షించి తగిన మందు లివ్వబడును.

రాజవైద్య వి. టి. వెంకటాచార్యులు. కన్సల్టింగు ఫిజిషన్ } సి. మూల్‌చంద్ సోలుఏజంటు

చిరకాలమునుండి బాధించుచున్న మూత్రవ్యాధులకును శగ (గనేరియా) వ్యాధిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

గనో కిల్లర్ (రిజిష్టరు)

COCK BRAND REGISTERED TRADE MARK

[illegible] ఇంగ్లీషు [illegible] గనోకిల్లరు [illegible] స్త్రీలకును పురుషులకును [illegible] మూత్రము [illegible] సెగవ్యాధి (గనోరోకము) [illegible] స్త్రీలకును పురుషులకును [illegible] స్త్రీలు గర్భవతులుగా నున్నప్పుడు [illegible] మూత్రవ్యాధులు [illegible]

[illegible]

అడ్రస్:—డాక్టరు డి. ఎన్. జస్సాని ౧౩౭ కికావీధి గులాల్వాడి బొంబాయి ౪

Sole Manufacturer.—Dr. D. N. JASANI, 137 Kika Street, Gulalvadi, Bombay, 4.

Agents:- సి. మూల్‌చంద్, స్టేషన్ రోడు సికింద్రాబాదు

శ్రీవిజయ రాజ్యము

సుమాత్రాద్వీపమున శ్రీవిజయమను పట్టణము రాజధానిగా నొక రాజ్యముండెడిది. దీనిని శైలేంద్ర వంశోద్భవులను రాజులు పాలించుచుండిరి. క్రీస్తుశకారంభమునకే యీ ద్వీపము హిందూమతమును నవలంబించినది. చైనాదేశీయులు శ్రీవిజయరాజ్యమును "పాలెంబాన్గ్" అనిపిలచిరి. ౫ వ శతాబ్దము నందీ రాజ్యముండినదని వారు వ్రాసియున్నారు. ౭ వ శతాబ్దమున, సుమాత్ర తును మలేద్వీప కల్పమునకును నడుమగల వరికొద్వీప శ్రీమీరాజ్యము నకే రియుండెను. మఱి ౯ వ శతాబ్దమునందీ రాజ్యము మలేదేశమున చాలవరకును వ్యాపించెను. ఈకాలమున మధ్య జావాద్వీపము శైలేంద్ర రాజులచే జయింపబడినది. ఈరాజులలో నొకడిచ్చట "కలస్సన్" అనుచోట తారాదేవి కొకయాలయమును కట్టించెను. ప్రపంచప్రఖ్యాతములగు శిల్పములున్నవి. శ్రీవిజయ రాజ్యసామంతములు చంపారాజ్యము (Annam) నకును, కాంభోజ రాజ్యము (Cambodia) నకును గూడ నేగి విజయములను గాంచినవి. ఈ శైలేంద్ర రాజులు మహాయాన బౌద్ధులు. నాలందా విద్యాలయాచార్యుడగు ధర్మపాలు డిచట నేడవ యుపసాన కాలమును గడపెను. ఈరాజుల శాసనములు చాల భాగముత్తర హిందూదేశమున ౯ వ శతాబ్దము లందుండి నలిపిలోనే వ్రాయబడి యున్నవి. గాన పాలవంశీయుల కాలమున మగధ, వంగదేశములందు ప్రబలిన మహాయానబౌద్ధమే యీ కాలమున సుమాత్రా ద్వీపమునకు వ్యాపించెనని స్పష్టమగు చున్నది. ఇంతకు పూర్వమిట హిందూశైవమతము ప్రబలినది. ఈరెండు మతముల సమ్మిశ్రమము వలనను శ్రీశివ సిద్ధాంతమీ ద్వీపమున ప్రబలినది. ౧౦, ౧౧ శతాబ్దములందు దక్షిణ హిందూదేశము నుండి చోళరాజులు సువర్ణద్వీపమునకు పై నేక సారులు దాడివెడలిరని యిదివరలో దెలిపితిమి. ఇటులు చోళులకు సామంతులగుట చేతనే శైలేంద్ర రాజులిర్వురు నాగపట్టణమున బౌద్ధాలయమును నిర్మింపగల్గిరి. ఈసమయమున శ్రీవిజయ రాజ్యమునకు లోబడియుండిన జావాద్వీపము స్వతంత్రించినది.

౧౨ వ శతాబ్దమున శ్రీవిజయరాజ్యము మిగుల ప్రఖ్యాతివహించి, జావా రాజ్యముతో సరియగు పదవి నలంకరించినది. ౧౩ వ శతాబ్దము సుమాత్రా ద్వీపచరిత్రమున నిరుపమమైనది. ఈకాలమున చైనా చక్రవర్తి పక్షమున సుంకాధికారిగ నుండిన యొక చైనాదేశీయుడు సువర్ణద్వీపమును గూర్చి విశేషాంశములను వ్రాసియున్నాడు.

"శ్రీవిజయ రాజులు నౌకావిహార మొనర్చునపుడు బంగారు బల్లెములను ధరించి సేవకులు వారితో నేగుదురు. ప్రజలు పట్టణమున తెప్పలమీద నివసించుదురు. వారేమియు సుంకములు ఇయ్యరు. యుద్ధసమయములలో సైనికులు నాయకులను తామె యెన్నుకొనెదరు. శత్రువులను నిర్జించుటయందును, మృత్యువును దృణప్రాయముగ నెంచుటయందును వారగ్రగణ్యులు. వీరు సంస్కృతభాషనే వ్రాతకోతల కుపయోగింతురు. ఇచ్చట శాసనము లంతగనులు. వ్యభిచారమును చేసినవారికి మృత్యుదండనము విధింపబడును. ఇచ్చటి రాజు చనిపోయినచో ప్రజలు శోకముండినను తేయించుకొని తమ విచారమును ప్రకటింతురు. రాజభృత్యులు శవముతో సహగమనము చేయుదురు. క్రొత్త రాజులు సింహాసనము నెక్కుటకు పూర్వము బంగారముతో దమప్రతిమను చేయింతురు. ప్రజలీ విగ్రహమునకు కానుకల నర్పించెదరు. శైలేంద్ర వంశీయులకు "నాగ రాజు" యనునది బిరుదము. ఈదేశీయులు విదేశములనుండి ముత్యములు, పన్నీరు, ఇంగువ, దంతము, పగడములు, దూది బట్టలు మున్నగువానిని దిగుమతి చేయుదురు. విదేశీయులిట నుండి బంగారము, పట్టు, పంచదార, కర్పూరము మున్నగు వానిని గొనిపోవుదురు."

ఈకాలమున పహాంగ్, కెద, కెలంటన్ మొదలగు మలే ప్రాంతములును, పశ్చిమజావా, సింహళద్వీపములును మఱి పదిహేను రాజ్యములును శైలేంద్ర వంశీయులగూధిపత్యమునందుండినవి. ౧౩ వ శతాబ్ది యుత్తరార్ధమున శ్రీవిజయ రాజ్యము క్షీణించినది. ౧౨౭౫ లో జావాలో ప్రసిద్ధికెక్కిన సింగసరి రాజులు సుమాత్రాలో చాలభాగమును జయించిరి. వారికి బిమ్మట రాజ్యమేలిన విల్వతిక్తపురరాజులీ ద్వీపమును క్రమముగ స్వాధీనము చేసికొనిరి. ఈ జావా రాజులు సుమాత్రా ద్వీపమును సంపూర్తిగ వశ్యపరచిరి. తల యెత్తి లేవ నీపయుయమునుగూర్చినక్షయమున దానిని వదలి వేసిరి. అంతట చైనాదేశీయుల సేకరించిన వర్తక నౌకలను కొల్లగొట్టుచు జీవించుచుండిరి. ౧౪, ౧౫ శతాబ్దములలో సువర్ణకీర్తి నిగడించి సుభిక్షమగు భూమిగల యీద్వీపము ౧౬ వ శతాబ్దమున కేవలము సోడదొంగల కాశ్రయస్థానమై నశించినది.

చాక్షి శిల్పకళా చిత్రములనక్షే శ్రీవిజయరాజ్య చరిత్ర మెంతయు ప్రఖ్యాతమైనది. జావాద్వీపములోని కలసన్, బొరొబొదూర్ శిల్పములు ఫ్రెంచీయుశిల్పముల కనయనుగువని పండితుల యభిప్రాయము. ఈ శిల్పములను శైలేంద్ర వంశీయులే నిర్మింపజేసిరి. స్తూపములను బోధకటకములను భారతదేశమునుండి యీరాజులే సుమాత్రా దీవిలోనికి తెచ్చియుటనుండి జావా, బోర్నియోలకు వ్యాపింపజేసిరి. అలంకార శిల్పమునందును, కట్టడముయొక్క బాహుళ్యతకు సరియగునటుల వివరములను నిర్మించుటయందును, బౌద్ధవాఙ్మయమునకును ఇతిహాసమునకును సరియగు ప్రతికృతులను శిల్పమున నిర్మించుటయందును. సుమాత్రా ద్వీపవాసు లగ్రగణ్యులని కళాభిజ్ఞులు పొగడియున్నారు.

ఇటుల ప్రాచీన భారత దేశముతో సన్నిహిత సంబంధమును గలిగియుండి, యిచ్చటి నాగరికతను విదేశములలో వ్యాపింపజేసి పూర్వ హిందేశముయొక్క విశ్వవిఖ్యాత ప్రవృత్తికి ప్రబల నిదర్శనమైయున్న యీ శ్రీవిజయపురాధీశ్వరులగు శైలేంద్ర రాజన్యుల చరిత్రము చిరస్మరణీయమై యొప్పుచున్నది.

అస్పృశ్యతా నివారణ ప్రచార కర్తలపై జస్టిసు పత్రిక నేరము

మహాత్ముని మందలింపు

సంపాదకుడు క్షమాపణ చెప్పుట

జస్టిసుపత్రిక డిశంబరు ౫ వ తేది నాటి ప్రధానవ్యాసమందు గురువయ్యూరు దేవాలయప్రవేశ ... హరిజనుల కొసంగుటకు అనుకూల ప్రతికూల సవర్ణుల సంఖ్యను గ్రహించుటకు ప్రచారముచేయు వారిపై కొన్ని నిందలు మోపబడినట్లు మహాత్ముడు గమనించి ఆక్షేపించెను. ప్రచారకులు ధనార్జనకై ప్రచారము సల్పుచున్నట్లును, ఓట్లు ప్రవేశమున కనుకూలురైనవారికి ... పుచ్చుకొని బదులుచున్నట్లును వ్యాసమందు సూచింపబడెను. ప్రచారకులు స్వార్థత్యాగులై పనిచేయు చున్నారనుటకు సి. గోపాలాచారిగారు నిదర్శన భూతులనియు, ఓట్లు అనుకూల ప్రతికూల తటస్థులందరి వద్దను గ్రహింపబడుచున్నట్లు చెక్కులు తెలుపగలవనియు కావున జస్టిసు పత్రికచేయు నింద నాగదనియు మహాత్ముడు జవాబు వ్రాసెను.

ఇందుకు ౧౨ వ తేదినాటి జస్టిసుపత్రిక ప్రధానవ్యాసమందు ".... అవకతవక ధనసహాయమును చేయుటలేదనియు, రాజ గోపాలాచారిగారు మాకు నమ్మకమును కలుగజేసిరి గాన రాజగోపాలాచారిగూర్చి మేము మనభిప్రాయపడినందులకు క్షమాపణ చెప్పుచున్నాము" అని వ్రాయబడి యుండెను

అస్పృశ్యతా నివారణోద్యమము ఆంధ్రరాష్ట్రము

డిశంబరు ౧౧ వ తారీఖునాడు ఆంధ్రరాష్ట్ర హిందూ సేవాసంఘ కార్యనిర్వాహక వర్గసభ బెజవాడలో కాశీనాథుని నాగేశ్వరరావుగారి యధ్యక్షత్వమున కూడెను.

ఏలూరునందు జరిగిన సమావేశములో ఆమోదింపబడిన విషయములను, నవంబరు ౨౮ వ తేది నుండి అధ్యక్ష కార్యదర్శులు చేసిన సంచార ముఖ్యవిషయములను ... గారు చెప్పిరి.

తరువాత పూనాకు వెళ్ళినపుడు అధ్యక్ష కార్యదర్శులకు మహాత్ముడు సెలవిచ్చిన విషయములు తెలుపబడెను. ఇతర మతములలో జేరిన హిందువులను తిరిగి హిందూ మతములో చేర్చుకొను ప్రయత్నమును అస్పృశ్యతా నివారణోద్యమమునందు చేర్చరాదనియు, అస్పృశ్యులను సవర్ణులతో చేర్చుకొనుటకు ప్రాయశ్చిత్తము ... తగనిపనియనియు, ప్రస్తుతము సహపంక్తి భోజనము మొదలగు వానిని గమనింపక అస్పృశ్యతా నివారణకు మాత్రమే పాటుపడవలెననియు మహాత్ముడు వారికి సూచించియుండెను.

ఆంధ్రరాష్ట్ర హిందూ సేవాసంఘమును ... వదలి అఖిలభారతాస్పృశ్యతా నివారణ సంఘముయొక్క ఆంధ్రశాఖగను వ్యవహరించుటకు సభవారు నిశ్చయించిరి.

కాశీనాథుని నాగేశ్వరరావుగారు ప్రయత్నించి ఆంధ్ర రాష్ట్రమునందంతయు ప్రచారమునకై ౯౦ భాగములుగా విభజించియుండిరి. భాగమునకు ౩౦౦౦ రూపాయల చొప్పున మొత్తము ఖర్చు రూ ౨౭౦౦౦ లు అగును. అయినను ఆంధ్రరాష్ట్రములోని ౧౩ జిల్లాలకు — ఆంధ్ర గంజాం ౪, విశాఖపట్టణం ౧, తూర్పు గోదావరి ౧, పశ్చిమ

గోదావరి ౧, (పాశ్చిమ కృష్ణలు కలసి ౧౪, గుంటూరు ౧, నెల్లూరు ౧ చిత్తూరు ౧, కర్నూలు ౧, అనంతపురం కడపలుకలిసి ౧—అని ౧౦ భాగములుగా మొత్తము ఖర్చు పంచుటకు సభవారు ఒప్పుకొనిరి. ఈ మొత్తములో సగము ఆంధ్రదేశములో దొరకని యెడల సగమును అఖిలభారత సంఘము యిచ్చునట్లు ఆంధ్రులు దను శ్యగ్రాగా [illegible] పిరాళములకు చందాలను యివ్వవలెనని పిలుపునిరిక చేయబడెను.

సవర్ణులలో కొందరు, అవర్ణులలో కొందరు, ఉభయులలో కొందరు ప్రచారమును విభజించిచేయుట బాగుండునని సూచింపబడెను. పిమ్మట ఒక ఉపసంఘమును సభవారు నియమించిరి. ఈ క్రింది విధానము నిర్ణయింపబడెను.

జిల్లాలో, తాలూకా, ఫిర్కా గ్రామ సంఘములను ఏర్పరచుట.

ఒక్కొక్క ప్రచారకుడును కొన్ని గ్రామములలో పనిచేయవలెను. ఆయా గ్రామములయందుండు హరిజనుల సంఖ్య, తెగలు, వృత్తులు మొదలగు స్థితిగతులను తెల్పునివేదికలను ప్రచారకునికి పంపవలెను. ప్రచారకునిద్వారా వీరైనంతవరకు నైర్మల్యసహాయము సేయ్యవలెను. ప్రచారకులు సవర్ణులవద్దనుండి హరిజనులకు తోడ్పడెదమని ప్రమాణములు లిఖితపూర్వకముగ గ్రహింపవలయును. అట్లే దురాచారములను మానివేసెదమని హరిజనులనుండి ప్రమాణములను గ్రహింపవలెను.

జిల్లాలో అవర్ణులలో నీ కింద ప్రచారముచేయవలెను:—గ్రామపరిశుద్ధి, చచ్చినజంతువులదినుట (తాగుడు మొదలగు దురభ్యాసములు మాన్పవలెను) జేయుట. అస్పృశ్యులలోనేయున్న అంటు దోషపు ఆచారమును పోగొట్టుట, హరిజన బాలబాలికలను సవర్ణుల పాఠశాలలకు పోవుటకు ప్రోత్సహించుట, అస్పృశ్యులు తమలోతాము సహపంక్తి ప్రవర్తించునట్లుల జేయుట, వీలైనచోట్ల పరపతిసంఘముల నేర్పరుచుట.

జిల్లాలో సవర్ణులలో చేయవలసిన ప్రచారము:—జలాశయములు, సత్రములు, పాఠశాలలు, దేవాలయములు మొదలగు ప్రజా సంస్థలలోనికి హరిజనులకు ప్రవేశము గల్పునట్లుల జేయుట, సవర్ణులు తమగృహములలోనికి యితరులతో హరిజనులను రానిచ్చునట్లుల ప్రచారముచేయుట, పూటకూళ్లిండ్లు, కాఫీ హోటలు. చలివేంద్రలు మున్నగుచోట్లకు సవర్ణులతో బాటు హరిజనులకు రానిచ్చుటకు ప్రచారము సల్పుట, వీలైనపుడు సమిష్టి భజనలను [illegible] ప్రాగోష్ఠులను ప్రోత్సహించుట.

కాకినాడలోనిధి యనాథశాల స్థాపకులయొక్క గారి మాయూత్ లాడ్జి యాజమాన్యమున నెన్నెలలో గతరాత్రి సకలవర్ణ సహపంక్తి భోజనము జరిగెను. హరిజనులు చాలమంది వచ్చియుండిరి.

కాలమాన నివేదిక

౧౩౪౨ వ ఫసలీ బహమన్ ౨౧ వ తేదీతో అంత్యమగు వారము

ముఖ్య విషయములు

శీతోష్ణస్థితి: ఈవారమంతయు వానయేలేదు

పైర్ల స్థితి: బీదరు భాగములలో చెఱకుకోత మొదలుపెట్టినారు. నిజామాబాదులో కోతకు రాలేదు. మరత్వాడా జిల్లాలలో ఖరీఫును కోయుచున్నారు. తెలంగాణాలో కోత పూర్తియైనది. అబీని కోయుచున్నారు. రాబీ బాగున్నది. రాబీభూములను చదును చేయుచున్నారు. మెదకులో నాటిని చున్నచున్నారు. మహబూబు నగరు నల్లొండలో దున్నుట ప్రారంభమైనది

వ్యవసాయ సామగ్రి: తాగుటకు నీరును, మేతయును దొరకుచున్నవి. ఔరంగాబాదు, నాందేడు, ఉస్మానాబాదు, బీదరు, మెదకు, మహబూబునగరు, నల్గొండ, నిజామాబాదు, కరీంనగరులో అచ్చటచ్చట పశువుల వ్యాధి వ్యాపించి యున్నది.

ధాన్యములధరలు: మొత్తముమీద ధరలు క్రింద సూచించిన దశయందే నిల్కడగా యుండెను.

గోధుమలు—	హాలీ రూపాయికి—	౮	శేర్లు
బియ్యము	,,	౮	,,
జొన్నలు	,,	౧౬	,,

స్థానిక వార్తలు

ఖుత్బుద్దీనుగారికి సన్మానము

ఉస్మానియా విశ్వవిద్యా పీఠమునకు చెందిన ఖుత్బుద్దీనుగారు తత్వశాస్త్రమందు గొప్పబిరుదములను సంపాదించుటకై ఇంగ్లాండుపోయి యుండెను. ఇప్పుడు వారిపరీక్ష పూర్తియై వాపసువచ్చి హైదరాబాదును మరలివచ్చుచున్నారు. ఈ సందర్భమున ఉస్మానియా విశ్వవిద్యాలయపు ప్రొఫెసర్లును విద్యార్థులును వారిని సన్మానముచేయ సాగసంపిరి.

—

పింఛన్లు

నవాబ్ ఫిరోజ్ యార్ జంగ్ బహదూరు గారికి నెలకు ౧౦౦౦ రూపాయలకంతుక అసాధారణమైన పింఛను యీయబడును. హమీదాబాదుకు సాహెబాకు యావజ్జీవము నెలకు రూ ౭౦౦ ల (బి. జి.) వంతున యివ్వబడును.

—

ఒకవిద్యార్థి ఆత్మహత్య

ఇంజనీరు ఉద్యోగమునుండి విరమించుకొన్న నాసుదేవ ముదలియారుగారి కుమారుడగు ఆర్. వి. ఎ. శేఖర నిజాము కాలేజిలో బి. యస్. సి. పరీక్షకు చదువుచు పరీక్షకు కూర్చుండెను. తర్వాత నిజాము కాలేజిలో వైద్య పరీక్షజరిగెను. పరీక్షించిన డాక్టరు ముఖశేఖరునలో, ట్యూబ కుర్క్యులాసిసు" అనువ్యాధి చిహ్నము లున్నట్లు తెలసెను. ఈవిషయమై తన సోదరితో చెప్పినపుడు అటువంటి భయమేమి పెట్టుకొనక పరీక్షకు సిద్ధము చేయుమని సోదరి ధైర్యము చెప్పెనట. అయినను ౧౫ వ తేదినాడు ఆతడు సాయంకాలమై ఎంతసేపైనను యింటికి రాకుండుటచూచి యింటివారు అతడెప్పుడు చదువుకొనుచుండు గదికిపోయి చూడగా తలుపులు వేసియుండెను. తలుపులు బద్దలుచేసి లోపలప్రవేశించు నరికు ముఖశేఖరు శవమై యుండెను. వెదకసెనులో ఒకజాబు దొరకెను. భవిష్యత్తులందు తనకుజీవితము భారప్రాయమగునని భయపడి ముఖశేఖరు ఆత్మహత్య చేసికొన్నట్లు ఆజాబులో నున్నదని తెలియుచున్నది. పొటాసియము సయనైడు అను విషపదార్థమును మింగి ఆత్మహత్య చేసికొనెనని తెలియుచున్నది.

—

ఖుత్బాను ఉర్దులోనికి మార్చుట

శుక్రవారమునాడు మసీదులలో చెప్పుప్రార్థనయగు ఖుత్బాను అర్బీలో జరిపించుట ఎన్నికొంత కాలమునుంచి హైదరాబాదులో పండితులచె వర్చింపబడుచుండిన విషయము తెల్పితిరిగ్గ ఆవిషయమున మతసులు రెండురకముల వాదములకేసి ప్రకటనలలో తెల్పియుండిరి. ఒక పక్షమువారు ఖురానును ఉర్దులోనికి మార్చుటయు ఉర్దు ప్రార్థన చేయుటయును శాస్త్రవిరుద్ధమని వాదించిరి. ఇంకొకపక్షమువారు అసలు ప్రార్థనను యొక్కటిభాగమే యథాతథముంచి దానిమీద చేయుభాష్యమును ఉర్దులోనికి మార్చుట అనుకూలమని వాదించెదరు. ఇప్పుడు హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ నిజాముగారి ప్రభుత్వము ఈసమస్యను పరిష్కరించుటకై ఒకచిన్న మతపండిత సంఘమును నియమించినారని తెలియుచున్నది. ఈ ఉపసంఘమువారు చేయుపరిష్కారమును సర్కారువారు ఆలోచించి దానిఫలితమును గజెట్టులో ప్రకటింపెదరని తెలియుచున్నది.

—

యూనానీవైద్య ప్రాశస్త్య చిక్కులు

కాలేజియందు ఉద్యోగస్థానములకు విదేశీయులు నియమింపబడుచున్నారనియు మరియితర విషయములను తమకుగల యిబ్బందులను వైద్యశాఖ మంత్రిగారగు మహారాజా కిషన్‌ప్రసాద బహదూరుగారికి చెప్పుకొనిరి.

ప్రాథమిక శిక్షలో మార్పు

ప్రాథమిక శిక్షవిధించినవారికి సులభముగా ప్రాణము తీయుట యెట్టులను సమస్యను హి. ఎ. హె. నిజాము సర్కారువారు నియమించిన ఉపసంఘమువారు విచారించుచున్నట్లు తెలియుచున్నది. ఇందులో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగారును, కొత్వాలుగారును, మొదలగువారును, చేరియున్నారు.

—

గురువయ్యూరు

ప్రజాభిప్రాయము

—

ఎక్కువ మంది దేవళములోనికి హరిజనుల రానిచ్చుటకు సమ్మతించుట

గురువయ్యూరు దేవాలయములోనికి పోవు సవర్ణ హిందువులు ఎంతమంది హరిజనుల వచటి రమతో పోటుగా విచ్చుట కనుకూలురో తీర్మానించుటకు జరిగిన ప్రయత్నములకు ఫలితముగా ఈక్రింది యొకటి ప్రకటన చేయబడినది.

—

ఫిర్కా	అనుకూలురు	ప్రతికూలురు	మొత్తం
ఇరూరు	౧౦౦ కి ౩౩	౧౦౦ కి	౧౭—౧౬౯౫
కుటిపురము	,, ౬౧	,,	౭—౨౫౯౯
పుత్తల	,, ౭౧	,,	౩—౯౧౩
పొన్నాని	,, ౯౩	,,	౪—౧౭౭౫
అండతోడు	,, ౭౭	,,	౧౦—౪౫౯
వాఘటు	,, ౪౯	,,	౭౬—౬౬౪
కలప్పాడు	,, ౭౬	,,	౭ ౧౭౭౯

ప్రజాభిప్రాయ ప్రయత్నముల చేయువారికి డైరెక్టరగు మానవను నాయుడుగారు యీక్రింది ప్రకటన చేసిరి.

ఎంత ప్రయత్నించినను యీనెల ౧౫ వ తేదీలోగా పని పూర్తి చేయుటకు వీలు లేకపోయినది గాన ౨౨ వ తేదీవరకు గడువు హెచ్చింపబడెను.

ఈనెల ౧౭ వ తేదివరకు కల్పిన లెక్కలనుబట్టియూ పట్టిక సిద్ధపరుపబడెను.

౨౯ వ తేదిలో పూర్తి కావలెనని నిర్ధారణగా తెలుపబడెను. ౨౬ తేదినాడు కడపటిఫలితము తెలుపబడును.

—

ఒక గుంటలో శిశువు

—

ప్రయాణికుని కంటబడుట

వారము క్రింద పర్భణి జిల్లాకుచేరినది ఎఖేలియను గ్రామముమీదుగా ప్రయాణము చేయుచుండగా ఒక ప్రయాణికునికి ఒక శిశువు ఏడ్చుచున్నట్లు వినబడెను. ఇదేమిరా యని చూడగా దగ్గర ఒక గుంటలో ఒక శిశువుండెను. బిడ్డ ఒంటిపై చాపుటకు ప్రయత్నించినట్లు తెలుపుచిహ్నె ఉండెను. ప్రయాణికుడు శిశువును పోలీసు పటేలు కొప్పగించెను. విచారణజరుగుచున్నది

—

గురువయ్యూరు సమస్య

—

ప్రజాభిప్రాయము

గురువయ్యూరు దేవాలయములోనికి హరిజనులను రానీయగోరుచు ౫౦౦ మంది మీరటుకాలేజి హిందూ సనాతన విద్యార్థులు సంతకములు చేసి జామొరిను గారికి పంపిరి.

కేరళములో దేవాలయ ప్రవేశ సత్యాగ్రహీలజత వారు ఎడతెగక సంచార ప్రచారముల జేయుచున్నారు. కస్తూరిబాయి ఊర్మిళాదేవిగారలున్న ఉపన్యాసము లిచ్చుచు తీవ్రప్రబోధము చేయుచున్నారు.

సియాలుకోటయందలి ప్రత్యేకశాఖల విద్యార్థులు ౧౩౦ మందియు ఆర్యోన్నతి పాఠశాలయందలి ౯౦ మందియు గురువయ్యూరు దేవాలయములోనికి నిమ్నజాతులవారిని రానీయవలెనని కోరుచుతమ సంతకములను జామొరిన్ గారికి పంపిరి.

అజ్మీరు జిల్లా అస్పృశ్యతా నివారణల సంఘమువారు సమావేశమై గురువయ్యూరు దేవాలయములోనికి అస్పృశ్యులకు ప్రవేశము నీయవలెనను కోరికను దెల్పు తీర్మానమును ఆమోదించిరి.

సరసారావుపేట ఘరీబాలక సంఘమువారు డిశంబరు ౧౫ వ తేదినాడు కూడి తమ వశమందున్న సంస్థలలోని కొన్నింటి హరిజనులకు ప్రవేశము నీయవలెనని ఏకగ్రీవముగా తీర్మానించిరి.

గుంటూరు టవును హైస్కూలులో గుంటూరు పట్టణమందలి స్త్రీలు సభ జేసి గురువయ్యూరు దేవాలయములోనికి హరిజనులను రానీయవలెనని ఏకగ్రీవముగా తీర్మానించిరి. ఈ తీర్మానము టెలిగ్రాము ద్వారా జామొరిన్ గారికి పంపబడెను.

—

ప్రత్యేకదైనిక ప్లేగునివేదిక

—

ఈక్రింద యిచ్చుచున్న సంఖ్యలు హైదరాబాదునగరమున ప్లేగు ప్రారంభమైనది మొదలుకొని చదర్‌ఘాట్, కరీమాబాదు గ్రామములు, సైన్యప్రదేశము, రసిడెన్సి, సర్కారువారి యారోగ్యశిబిరములు— వీటియందుదాయా తేదుల ఆరంభమునుండి పరకు ప్లేగుతగిలినవారియొక్కయు ప్లేగుకల్ల చనిపోయినవారియొక్కయు మొత్తములను దెల్పును.

తేది	తగిలినవారు	చచ్చినవారు
౧౯. ౧౨-౩౩	౪౭౨	౩౪౪
౨౦-౧-౩౪	౪౯౫	౩౬౪
౨౧-౧-౩౪	౫౧౦	౩౭౪
౨౨-౧-౩౪	౫౨౪	౩౮౨

ఇంతవరకు ఆసుపత్రిలో ౩౨ మంది టీకాలు వేయబడినవారు ౬౬,౭౭౪ పొసుదగ కేయుడినయింద్లు గృహముల సర్కారు ఆరోగ్యశిబిరాలలో ౧౨ ౪౬౯

—

పన్నుల నిరాకరణము

ఇండోరులో పన్నులను నిరాకరించి నరసులకు కేసు చేయగా సుల్తాన్ మొదటితరగతి మేజస్ట్రీటు విచారించి తీర్పు చెప్పినాడు. గురులింగమప్పకు నాలుగు సంవత్సరముల కఠినశిక్షయు ౨౦౦౦ రూపాయల జరిమానాయును విధింపబడినది. సెవియాకు సంవత్సరముల కఠినశిక్ష విధింపబడినది. హనుమాన్ రావు అను ౭౦ యేండ్లవానికి ౪ సంవత్సరముల సాధారణశిక్షయు ౨౦౦౦ రూపాయల జరిమానాయు విధింపబడెను. శిక్షితులు అప్పీలు చేయునట్లు తెలియుచున్నది.


—

సత్యార్థప్రకాశము

మహర్షి స్వామి దయానంద సరస్వతులవారి హిందీ గ్రంథమున కను వాదము. పుటలు నాలుగువందల డెమీ స్రాను సైజు కాగితముల. వెల రూ. ౧ ప్రతులు ౧౦౦౦ మాత్రమే. తే ౧౧-౧౨-౩౦ కల్లా స్పెషల్‌చందా పంపించి కొనుడు. తదా మరల లాభింపకుండును.

దొరకు స్థలము:—

ఆర్యసమాజ, మందిరము
రెసిడెన్సిబజారు
దక్షిణ హైదరాబాదు



నిజాం రాష్ట్రాంధ్రులకు హెచ్చరిక

ఇప్పుడు సంస్థానములకు బ్రిటిషు ఇండియా ఆకర్షణీయమైనది. మన సంస్థానప్రజల స్థితిగతులు ఎట్లున్నవో తెలిసికొనుటకు బ్రిటిషు యిండియా ప్రజల యోగక్షేమములతో పోల్చి విమర్శింపబడుచున్నవి. అట్టి బ్రిటిషు యిండియాలోని ఆంధ్రులు ద్రావిడులు మొదలగు తమ బ్రిటిషు యిండియా సోదరులను చూచి అన్ని విషయములలోను వారిని మించుటకు ప్రయత్నించుచు నిరంతరాభ్యుదయమును జెందుచున్నారు.

ఆంధ్రుల విద్యావిషయములలోని లోపాలోపములను పరిశీలించి లోపములను దిద్దుట కవసరములగు ప్రత్యేకమైన యేర్పాటులను జేయుటకు స్వతంత్రమైన విద్యాసంస్థ యొకటి యుండిన గాని తాము విద్యాధికులము కాజాలమని తలచి బ్రిటిషుయిండియా ఆంధ్రులు తమ విద్యావిషయములను విచారించుటకు ఆంధ్రవిశ్వకళాపరిషత్తును ఏర్పాటు చేసినారు. ఇపుడా సర్వజగత్ప్రసిద్ధ తత్వశాస్త్ర పండితులగు శ్రీ రాధాకృష్ణన్‌గారి యాధిపత్యమున శీఘ్రాభివృద్ధి గాంచుచున్నది. ఆ పరిషత్తువారు ఆంధ్రుల శాస్త్ర జ్ఞానాభివృద్ధికై యేర్పాట్లను జేసియుండుటయే గాక నానావిధ కళలకును పరిశ్రమలకును వృత్తులకును సంబంధించిన విద్యను నేర్పు యేర్పాట్లనుగూడ జేయుచున్నారు.

ఆంధ్ర దేశమునుండి బయటికి బోవుధనము నరికట్టి, ఆంధ్రుల పరిశ్రమలకును పెట్టుబడిగా అధనము నుపయోగించి, ఆంధ్ర దేశమునందు జీవనోపాయములేక చిక్కుపడుచున్నవారికి క్రొత్త జీవనోపాయములు కల్పించుటకు వీలగునటుల ఆంధ్ర భీమా సంస్థయు ఆంధ్రబ్యాంకును స్థాపింపబడి వాంఛితఫలముల నిచ్చుచున్నవి, యింకను చెందుచున్నవి.

ఆంధ్రుల ప్రపంచజ్ఞానమును వృద్ధిజేసి వారు నిరంతరము అభ్యుదయమునకు ప్రయత్నించుచుండుటకు తోడ్పడుటకై ఆంధ్రపత్రిక మొదలగు దినవార్తా పత్రికలు దినపత్రికలు మాసపత్రికలు వారపత్రికలు వివిధముగా పోషింపబడుచున్నవి. ఇట్టి పోషణమొక్కటి సహాయమునుచేసి యా పత్రికలను చదువువారు ఆంధ్రులు ప్రపంచజ్ఞానమును వృద్ధిజేసి వారి నాగరికతను పెంపొందించు వ్యాసములను వ్యాసములను పరమోత్సాహముతో ప్రకటింపగలుగుచున్నారు.

శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావుగారు నాయకులు బ్రిటిషు యిండియాలోని ఆంధ్రుల వుడవడులను ఆచారములను సంస్కరించుచు వారి సాంఘికాభివృద్ధిని పోషించుచున్నారు. బాల్య వివాహములను నిరోధించు ప్రయత్నము గను సంఘ సంస్కరణ ... మాన్యులు. ఆంధ్ర యువకులును సతీమణులును సంఘ సంస్కారములకై ప్రయత్నించుచున్నారు. ...

వస్తువులవాడుక అధికముగ వ్యాపింపజేయబడినది. మద్యపాన నిషేధ విషయమునగూడ గట్టి ప్రచారము చేయబడినదని అచట త్రాగుబోతులసంఖ్య తగ్గుటనుబట్టియు కల్లుసారాయి యిజారా వేలంపాటలవలన మదరాసు ప్రభుత్వమువారికి వచ్చిన తక్కువ ఆదాయమునుబట్టియు తెలిసికొనవచ్చును.

ఇట్లు బ్రిటిషు యిండియాలోని యాంధ్రులు సంపదయందును, విద్యయందును, నడువడులందును శీఘ్రాభివృద్ధి జెందుచుండ మన నిజాంరాష్ట్రపు ఆంధ్రులు వెనుకబడియుండుట విచారకరము. మన ఆంధ్రులు బ్రిటిషు యిండియా ఆంధ్రులతో సమానదశకు రావలయునన్న వారు చేయవలసిన కార్యమెంతయో గలదు. మన రాష్ట్రమందు బ్రిటిషు యిండియాలోవలె చాలినంతమంది విద్యావంతులగు నాయకులులేరు. ఉన్న యిద్దరు ముగ్గురికైనను సరియగు ప్రోత్సాహమును మన యాంధ్ర లొసగకుండిరి, వారు కూపస్థమండూకములవలె అనుభవించుచున్న హీనదశను హీనదశయని కూడ కనుగొనలేనంత తమస్సునందు లీనులై సకల పురుషార్థ విదూరులగుదురు.

నిజాం రాష్ట్రమంతటి యాంధ్రుల శీలధన జ్ఞానములను అభివృద్ధిచేయు నుద్దేశ్యముతో నిజాంరాష్ట్రాంధ్ర జనకేంద్రసంఘము స్థాపింపబడి సేవచేయుచున్నది. ఇది యింతవరకు ఆయా విషయములలో వారు అభివృద్ధిపొందుటకు ఏయే మార్గముల నవలంబింపవలయునో విశదముగా దెల్పునట్టి పుస్తకములను పదునేనింటిని ప్రచురించినది. మన రాష్ట్రమందు చదువనేర్చినవారి సంఖ్య అతిహీనమని దలచి యీ పుస్తకములందలి విషయములు మిక్కిలి సులభశైలిలో అందరికిని బోధపడునట్లు జ్ఞానాధికులచే వ్రాయబడియున్నవి. వీనిలో నిప్పుడు ౧౩ ప్రచురణములు మిగిలియున్నవి. చదువనేర్చిన ప్రతియాంధ్రుని కొనునట్లు ప్రోత్సహించుటకై వాటివెలయు మిక్కిలి తగ్గింపబడినది. ఈ యనుకూలావకాశమును ఉపేక్షింపక చదువనేర్చిన ప్రతి నిజాంరాష్ట్రాంధ్రుడును కేంద్రసంఘ ప్రచురణములను దెప్పించుకొని చదివి కేంద్రసంఘమువారిని ప్రోత్సహించుట ధర్మమగును. అవి దొరకుస్థలము "ఆంధ్ర సోదరులకు విజ్ఞప్తి" యను శీర్షికక్రింద తెలుపబడి యున్నది.

సర్కారు పాఠశాలలలో నేర్పువిద్య శాలలకు మాత్రమే లభించును. ఇపుడు దెల్పిన కేంద్రసంఘ ప్రచురణములవంటి పుస్తకములన్నవో పండితుడు పామరుడు, చిన్న పెద్ద, స్త్రీపురుషుడు—అనుభేదము లేక ప్రతియాంధ్రునికిని తన యోగక్షేమాభివృద్ధి మార్గమును హృదయములో నాటునట్లు దెల్పును. ప్రతి సంస్థానాంధ్రుడును ఈ ప్రచురణములను కొని వానిని శ్రద్ధతో జదివి తమ సంఘములోని పెద్దలందరు లోపములను కనుగొని, వానిని నివారించిన విధమున నవరించుకొనిన యెడల, బ్రిటిషు యిండియాలోని యాంధ్రులతోపాటు సరిసమానముగ తలయెత్తి తిరుగగలవాడగును. అటువంటివారుండు రాష్ట్రముకూడ ప్రతిచోట గౌరవముతో ప్రశంసింపబడును. తమ యభ్యుదయ విషయమునందుపేక్షవహించి దుస్థితి ననుభవించువారు తమ గౌరవమునకే గాక తమ రాష్ట్రగౌరవమునకు గూడ భంగము గలిగించువారు.

ఆంధ్ర సోదరులకు విజ్ఞప్తి

నిజాం రాష్ట్రాంధ్ర జనకేంద్రసంఘము స్థాపబడి నేటికిని ఉండియు రాష్ట్రీయుల ఆర్థిక, విద్యా, నైతిక, విషయాభివృద్ధులలో గావించుచున్న సేవ సర్వజన విదితమయ్యే యున్నది. ఈ సంఘపక్షమున నేటివరకు పదునేను ప్రచురణములు దేశీయులలో ప్రబోధము కలిగించుటకై వివిధ విషయములపై ప్రముఖులగువారిచే వ్రాయింపబడి ప్రచురింపబడినవి. దేశీయుల అందుబాటులో నుండుటకై ప్రచురణములకు చాల కొద్దివెల నిర్ణయింపబడెనది. ఇంతేకాక పండిత పామరులకు సుబోధకముగా నుండునట్లు సులభమగు భాషయందు వ్రాయబడి యున్నవి. దీనిలో నిప్పుడు ౧౩ ప్రచురణములు మిగిలియున్నవి. వీని నొకేసారి తెప్పించుకొనువారికి పుస్తకముల వెల రు ౦-౧౨-౬ లును, పోస్టేజి రు. ౦-౬-౦ లును, మొత్తము రు. ౧-౩-౬ లును మాత్రమే యగును.

మన రాష్ట్రమునందు చదువువచ్చిన వారి సంఖ్య నూటికి మూడు మూత్రమే గలదు. మిగత తొంబదియేడుగురిలో చాలమంది విద్యావిహీనులై దేశకాల పరిస్థితుల నెరుగక, మూఢాచారములకు, అలవాటులకులోనై అతిహీనస్థితియందున్నారు. వీరిని సర్వవిధములను అభివృద్ధిదశలోనికి తెచ్చుట విద్యావంతుల విధ్యుక్తధర్మమైయున్నది. కావున అన్ని విషయములలోను జ్ఞానాభివృద్ధిని గలిగించునట్టి యీ ప్రచురణములను, అక్షరముచే ముక్క ప్రతిగ్రామమున కొకటైనను తెప్పించుకొని నిరక్షరాస్యులకు చదివి వినిపించి సమగ్రముగా తెలియజేసి యితర సోదరులలో ప్రబోధము గలిగించెదరని కోరుచున్నాము. ప్రచురణములు దిగువవారికి వ్రాసిన బడయగలవు.

మాడపాటి హనుమంతరావు
సురవరము ప్రతాపరెడ్డి
కేంద్రసంఘ కార్యదర్శులు
సుల్తాను,
రెసిడెన్సి బజారు
హైదరాబాదు

కాలమాన నివేదిక

౧౩౪౭ వ ఫసలీ బహామన్ ౧౪వ తేది,
ముఖ్యవిషయములు

శీతోష్ణములు

వింటికాలమునందుండెను వర్షము లేదు.

వృష్టి:—వీదగు. నిజామాబాదులో కొన్ని చోట్ల కొంచెము కురిసినది. వీదరులో కొన్ని చోట్ల చెడుగాలి మూలమున పంటలు చెడిపోయెను. ఔరంగాబాదులో కొన్ని చోట్ల ఖరీఫుకోత జరుగుచున్నది. సామాన్యముగా రబీకోత జరుగుచున్నది. రాబీ బాగున్నది. నల్గొండ జిల్లాలో కొన్ని చోట్ల అతివృష్టిచే చెడినవి.

కాల్చినయెడ భూములకు కొన్ని చోట్ల నీరు లేకుండుచున్నారు. కొన్ని చోట్ల సాగుపడి జరుగుచున్నది.

వ్యాపారము:—వీదరు మోతీ చారుపు ఔరంగాబాదు జిల్లాలో చాందేకు ఉస్మానాబాదు వీదరు పర్బణి గొల్లకొండ నిజామాబాదు జిల్లాలలో పశువుల వ్యాధి గలదు.

ధాన్యముల ధర:—ధాన్యములు తక్కువ ధరలు వర్తక సల్లామాదిగా నుండెను.

గోధుమలు	హైదరాబాదు జిల్లాలో ౧౬	౧౨	
పెసలు		౯	
జొన్నలు		౧౫	

ప్రజ్ఞ బారి ప్రజల నివేదనము

ఆరూరు వార్తలు

(విలేఖరి)

దత్తాత్రేయోత్సవము

ఆరూరునందు మాణిక్యప్రభు మంటపమందు శ్రీదత్తాత్రేయోత్సవము గత సంవత్సరము వలెనే మహానంద కరముగ జరుగుచున్నది.

హరిజన సేవ

ఆరూరు తాలూకాలోని చవుటిపల్లియను గ్రామమందు హనుమంతరెడ్డి గారుగారు హరిజనులకు విద్యచెప్పుటకై నొకపాఠశాల స్థాపించి ఉపాధ్యాయుని నియమించినారు. భారతీయ భజన మండలికి తోడై వారితో వసంతోత్సవము జరిపించి తుదిరోజున హరిజనుల కన్నదానము చేసిరి.

వర్తకసంఘ సమావేశము

మిర్యాలగూడెము

(ఒక విలేఖరి)

కార్తీకమాస అమావాస్యనాడు శ్రీయుత [illegible] నగరి గామస్వామిగారి యాజమాన్యమున స్థానిక వర్తకసంఘసభ సమావేశమై దుకాణముల ధర్మాదాయము వసూలు చేయుటకై ఏర్పాటులు గావించెను.

కాలస్థితి

మిర్యాలగూడెము తాలూకాలోని కొన్ని గ్రామములలో పశువ్యాధి ప్రబలినది చాలవరకు పశువులు మరణించుచున్నవి.

బంచరాయిభూములు పట్టా

మిర్యాలగూడెమునందు స్త్రీలు పశువులకొరకై కొంత బంచరాయి భూమి గలదు. దీనిని పట్టాచేయుటకై కొందరు గ్రామప్రముఖులు [illegible] దరఖాస్తు నొసగిరి. అందుపై [illegible] భూమిని సేద్యము చేసికొనుటకై వారికనుజ్ఞ నొసగినదియు, ఖండపిరి [illegible] పట్టా గావింప [illegible] తెలియుచున్నది. [illegible] స్థానిక [illegible] సహా [illegible] గారి వద్ద నొకదరఖాస్తు నొసగిరి [illegible] బంచరాయిభూములను పట్టాగా నొసగినచో వారి పశువులను మేపుకొనుటలో కష్టమగునని [illegible] విన్నవించుకొనిరి.

పాల్వంచ సంస్థానపు వార్తలు

(స్వకీయవిలేఖరి)

అధికారుల రాకపోకలు

[illegible] తాలూకా ముఖ్యపట్టణములగు బూర్గంపాడుకు [illegible] తెమాం [illegible] చేయుచున్నారు. [illegible] రెండు మూడు రోజులుండి [illegible] తనిఖీయ చేయుదురని తెలియుచున్నది.

వరంగల్ సెషన్ జడ్జిగారు ఇక్కడికి దయచేసి ౧౬-౩-౪౭ తారీఖున సంస్థానంనాజం మున్సిఫ్ కోర్టును ఖాల్సామురాసిఫ్ కోర్టు తనిఖీచేసి వెడలిపోయిరి. సంస్థానకోర్టు వ్యవహారములు చాల తృప్తిగా నున్నటుల అభిప్రాయపడిరని తెలియుచున్నది.

ఇక్కడి సంస్థాన అమీన్ సా॥ చెన్నంమల్లయ్యగారి జాయాలో క్రొత్తవారు ప్రవేశించిరి. వీరుచాలచురుకైన వారనియు, క్రొయిబింగయిన వారనియు తెలియుచున్నది.

పురవారి శుభ్రము

సంస్థాన లోకల్ ఫండు శాఖ వారి యాజమాన్యమున ఇక్కడ సహాయి [illegible] తెజాంనాడాకే అభివృద్ధి గాంచుచుండుట ప్రశంసనీయము. క్రొత్తగా అన్ని బజారులందును, లాంతర్లు, కుండీలు వగైరా తేర్పరించి ఎప్పటికప్పుడు పరిశుభ్రముగనుండునట్లు యేర్పాట్లు చేయబడుచున్నవి. బజారులు చాల విశాలము చేయబడినవి. ఇక్కడి సహాయి [illegible] తెజాముకు సాలీనా దాదాపు [illegible] రూపాయలు ఖర్చు కాబడుచున్నవి.

నూతన ఓవర్ సీర్ గారు

చెరువుల మరమ్మతులకు, [illegible] సరఫరావలు ప్రత్యేకించి జరుపుటకు క్రొత్తగా [illegible]నాథరావుగారిని సంస్థాన ఓవర్ సీర్ గా నియమించిరి. సంస్థాన భావ్యాభివృద్ధికని, ప్రజాసౌకర్య మునకు ఇట్టి యేర్పాటుగా యేర్పాటు శ్లాఘనీయము. దాదాపు [illegible] వేల రూపాయలు ఖర్చు [illegible] తెప్పించిరి కొన్ని ఎప్పి మేస్త్రీలు కూడ [illegible] కాబడుచున్నవి.

విద్యా విషయము

సంస్థానమునందు ఇంటర్మీడియేట్ వరకు ఒక హైస్కూలు కలదు. [illegible] విద్యార్థులకు ఉచితముద్రణ ఏర్పాటు జరుగుచున్నది. [illegible] ప్రధానోపాధ్యాయులుగా శ్రీ. శే. వెం. రా. ల. నా. [illegible] గారు నాయకుగా నియమింపబడుదురని [illegible] చున్నారు. [illegible] గు వారి [illegible] సంస్థాన విద్యాభివృద్ధికి చాల తోడ్పడగలరని యాశింప బడుచున్నది.

'ఉప్పరపల్లి శాసనము' అను నొక విమర్శనకు సమాధాన మవసరమా?

ఉప్పరపల్లి శాసనమును గూర్చి నొక దీర్ఘ విమర్శనావ్యాసము మరి రా॥ శ్రీ తూము వరదరాజులుగారు చేసిన ఈ మార్గశిర శు॥ ౨ శనివారము నాటి గోలకొండ పత్రికలో ప్రకటింపబడినది. [illegible] [illegible] కవులలో [illegible] [illegible] సంస్కృతాంధ్రోపాధ్యాయులు [illegible] శ్రీ [illegible] వేంకటరమణాచార్యులుగారిచే [illegible] (తూము వరదరాజులు) ప్రకటింపబడినదని [illegible] మేము విశ్వసించుచున్నాము. ఈవ్యాసము [illegible] [illegible] [illegible] [illegible].

మరి రా॥ శ్రీ తూము వరదరాజులుగారిచేతిలో [illegible] [illegible] వ్యాసకర్తను [illegible] [illegible] విమర్శనావ్యాసము శ్రీ [illegible] ఆచార్యులుగారు [illegible] సమాధానము వ్రాయుట యుచితమని తలంచుచున్నాము. [illegible] వేంకటరమణాచార్యులు గారు [illegible] [illegible] [illegible]. పైన [illegible] విమర్శనావ్యాసము [illegible] మేము దృఢముగా నమ్ముచున్నట్లు వ్యాసకర్తలు శ్రీ ఆచార్యులుగారే యని చెప్పుట [illegible] కొన్ని సాక్ష్యములు నిదర్శనములని [illegible] గమనింతురు గాక!

(౧) "[illegible] గ్రంథములు [illegible] [illegible] ఆంధ్ర సాహిత్య పరిషత్తులో [illegible]" [illegible].

(౨) [illegible] [illegible] [illegible] వ్యాసము ప్రకటించుచున్నారని తోచుచున్నది. [illegible] [illegible] అప్పుడింకను [illegible] [illegible] చెప్పబడినవి [illegible] [illegible] ఆచార్యుల [illegible] ఆంధ్ర సాహిత్య [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఆయాసమును [illegible] [illegible] వ్యాసము ప్రకటింపబడిన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] విమర్శనావ్యాసము [illegible] శ్రీ ఆచార్యులగారిదేనని [illegible] [illegible] వ్యాస [illegible] మేము [illegible] నమ్ముచున్నాము.

"[illegible] విమర్శించుచున్నదో [illegible] [illegible] [illegible] ఆంధ్ర [illegible] [illegible] [illegible] శ్రీ [illegible] ఆచార్యులవారు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible]

మా॥ఘ॥ వ॥ నిజాంసంస్థానపు రెల్వేయుద్యోగస్థుల సంఘము

[illegible]

అస్పృశ్యతానివారణదినోత్సవములు

[illegible]

హైదరాబాదు నగరమునకు భోజన ధాన్యముల దిగుమతులు

ధాన్యము పేరు	[illegible]	[illegible]
గోధుమలు	[illegible]	[illegible]
గోధుమపిండి	[illegible]	[illegible]
[illegible]	౦	౦
బియ్యము	[illegible]	[illegible]
జొన్నలు	[illegible]	[illegible]
బాజ్రా	[illegible]	౦
రాగి	౦	[illegible]
[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	౦
[illegible]	౦	౦
[illegible]	౦	[illegible]
[illegible]	[illegible]	[illegible]
[illegible]	౦	[illegible]
[illegible]		[illegible]

స హ కా ర ము

వస్తువులను తయారుచేయువానికిని వాటిని అనుభవించువానికిని సహకారము కొంచెపలసిన యవసరము ఎక్కువగా యున్నది; ముఖ్యముగా ఖర్చులను ధరలను వీలైనంత తక్కువచేయవలసిన యీ కష్టకాలమందు అట్టిది మరింత యవసరము.

ఈసంగతులను ఆలోచించి, యిక్కడ వస్త్రములను తయారుచేయువారు ఇపుడు ఒకవ్యవస్థ నేర్పరచినారు. దీనివలన వారు ఇండియాలో వివిధస్థలములలో తమ సొంత చిల్లర దుకాణములను స్థాపించి. కొనువారితో మునుపటికన్న ఎక్కువ దగ్గఱ సంబంధమును కల్పించుకొనుచున్నారు.

దీని ఫలితమేమి? ఇప్పుడు హైద్రాబాదులో ఏంత నాణెమైన గుడ్డలు కావలసిన అంత నాణెమైనవి దొరకును. అవి నేరుగా యంత్రశాలలనుండియే వచ్చును. నీకోరికకును, నీ అవసరములకును అవి చక్కగా సరిపోవును. వాటిధరలు, అవి మధ్యవ్యాపారముచేయువారి వలన పొందబడినప్పటికంటె ఎంతో తక్కువగా యున్నవి.

ఇక్కడ కొన్ని సాటిలేని విలువగల వస్తువులను జెల్పుచున్నాము.

(ధరలు హాలీ సిక్కాలో)

కోటుగుడ్డలు

అన్నిరకముల సరకులు. పలువిధముల రంగులు మాదిరిలు. చాలకాలము పనిచేయును. అవి చక్కగా సరిపోవును. [illegible] ఉతికినను రంగుపోదు. [illegible] పైన [illegible] చున్నారు. అయినను మేము గ ౧ కి ౧౦ [illegible] లకే యిచ్చుచున్నాము.

షర్టు గుడ్డలు

క్రొత్త రకములలో అందమైన సరకు. నీకెటువంటిది కావలెనన్న అటువంటిది దొరకును. గజమునకు అణె [illegible] నుండి. ఇటువంటి [illegible] మరియెక్కడ దొరకదు

తువాలలు

రమ్యమైనరంగులు టర్కీషు టవలింగ్. గజ ౧ కి రూ ౧-౬-౬ మొదలుకొని కలవు. [illegible] తువాలు ౧కి [illegible] తెల్లవి హక్ బ్యాక్ టవలు [illegible] ౧కి ౦-౧-౬ [illegible]

మధ్యాహ్నపు టీగుడ్డలు

అందమైన [illegible] ఒక్కొక్కటి రూ ౧-౧-౩ [illegible] నాప్కిన్లు [illegible] టేబిలుగుడ్డ [illegible] ౧కి రూ ౨-౮-౦

EDSU Fabrics

యడ్సు వస్త్రములు అల్లాఉద్దీను బిల్డింగ్, పత్తరుగట్టి, హైద్రాబాద్.

హైదరాబాదు ప్లేగునివేదిక

౧౩౩౭ వ ఫసలీ అజూరు

౧౩౩౭ వ ఫసలీ అజూరునెలలో హైదరాబాదు నగరమున ప్లేగుబాధ యుండెను. నగరమందుమాత్రము ప్లేగు తగిలినవారు ౬౧ మంది. జిల్లాలలోను సికింద్రాబాదులోను ప్లేగు తగిలివచ్చిన ౨౧ మందికిని ఐసొలేషన్ అనుపత్రియందు చికిత్సకేర్పాటు చేయబడెను.

సైన్య ప్రదేశమందు ఎలుకలు పడలేదు. ఈ నెలలో రోడెంట్లు ౯౯౭౭౩౩ విషపుఎరలను గ్రహించెను. ౧౬౮౯౯ బ్రతికిన ఎలుకలును ఎలుకపిల్లలును పట్టుకొనబడెను. ౨౬౮౧ ఇండ్లపొగవేయబడెను. ౪౧౭ ఇండ్లలో దుర్వాయువు తీసివేయబడెను. ౧౩౦౨౮ ఎలుకబొంకలు పూడ్చబడెను. ౭౫౦౧౬ మందికి టీకాలు వేయబడెను. ౧౨ ఆరోగ్య శిబిరములు ప్రారంభింపబడెను. ఇపుడు ఆరోగ్య శిబిరములలో ౭౦౧౦ మంది యున్నారు.

౧౨ బయటి గ్రామములలో ప్లేగు సోకినది. ౩౯౬౧ ఎలుకలు పట్టుబడెను. ౩౬౯ యిండ్లలో పొగవేయబడెను. ౭ యిండ్లలో దుర్వాయువు తీసివేయబడెను. ౧౧౨౭౭ ఎలుకబొంకలు పూడ్చివేయబడెను.

౧౦ జిల్లాలలో ప్లేగు తగిలెను. ౫౪౫ మందికి తగిలెను. ౪౦౫ మంది చచ్చిరి ౫౫౯౫ మంది టీకాలను పొందిరి. ప్లేగుసోకిన గ్రామములన్నియు వదలబడెను.

కొన్ని స్థానిక పత్రికల సూచనలకు జవాబు

సర్కారు వార్తాలయమువారిట్లు దెల్పుచున్నారు:—

హైదరాబాదులో ప్లేగును రానీయకుండ జేయుటకు ఒక స్థానిక పత్రిక అనేకములగు సూచనలను జేయుచున్నది. ఈ అంటువ్యాధిని అడ్డగించుటకును ఆరోగ్య శిబిరములలో జనుల సుఖమును వృద్ధిజేయుటకును ప్లేగుశాఖవారిదివరకే ప్రతిమార్గమును అవలంబించి యుండిరిగాన ఆపత్రికయొక్క సూచనలలో క్రొత్తదేమియు లేదని ప్రజలు తెలిసికొందురు గాక. ఆరోగ్య శిబిరములలో తావిచ్చు విషయమున సర్కారు ఉద్యోగస్థులయొక పక్షపాతము నేమియు జూపుటలేదు. అర్జీలను అవి అందిన వరుసనుబట్టి ఆలోచించుచున్నారు. నగరములో ౩ ప్లేగు ఆఫీసులు తెరువబడియున్నవి ప్రధానమైన ఆఫీసుతోటి టెలిఫోను సంబంధ మున్నది. ఈ ఆఫీసులో రేయింబవలు నొకరియుండునట్లు చేయుచున్నారు.

ఎలుకలమీద దాడియు ఎలుకల బొంకలకు నకటిముగా పొగవేయుటయు అపాయమును పూర్వపు సంవత్సరముల యనుభవమునుబట్టి యూహింప వీలులేనంత తగ్గించుటయందు జయముగాంచినవి. నగరపు హద్దులదగ్గర అనేక స్థలములయందు ప్లేగు నాటుకొన్న సమాచారముగూడ దానినిజయప్రదముగా తరిమివేయుటవలన ౧౫ నెల్లలవరకు హైదరాబాదులో ప్లేగు లేకుండెను.

వివిధవార్తలు

విప్పునాడ్పుటక్కు చాల త్వరగా పోవుచుండు నొకస్టైను ఇంజను కొర్పొరేషను లారితో ఢీకొనెను. ఒకడు చనిపోయెను ఇద్దరు గాయపడిరి

నవంబరు ౨౮ వ తారీఖున దొంగతనము చేసినను ఆనుమానముపై తెనను వానిని ఒక సబిన్స్పెక్టరు వెదకుచు పోయిపట్టుకొనగా తేనను ఇన్స్పెక్టరును కత్తితో పొడిచెను అప్పుడతనిమున అది నడుము బెల్టుపెదగిలి జారిపోయెను. ఇంకొక సబిన్స్పెక్టరు రాగా తేనను ఆయనను గూడ పొడిచెను పోలీసులు తేనను అరెస్టుచేసి సబ్‌మేజిస్ట్రేటు వద్ద నుంచిరి మేజిస్ట్రేటు అతనిని రిమాండు చేసెను

బుకొటియను గ్రామమునందు కొంకర చుట్టుపట్ల యితర గ్రామములందు సిపాయిలు ఆటలాడుకొనుటయందు ప్రమాదమునకు పాలయినట్లై గ్రామములకు యిండ్లు కాలి పోయినవని కోటీసులు యియ్యబడెను

టిన్నవెల్లి జిల్లాలో ఒక గ్రామమునందు ౯౦ ఏండ్ల వితంతువు గాడ్రపేన యింటిలో హత్యచేయబడి యుండెను ఆమె చెవుల రెండు తెగి పోయియుండినని మెడపై గంతులు గలవు

బొంబాయిలో స్టవ్వులవల్ల మరణించు స్త్రీల సంఖ్య ఎక్కువగుచున్నది ఈవిధముగ మరణించినవారిలో యువతీ స్త్రీల సంఖ్య ఎక్కువగనున్నది డిసెంబరు ౧౨ వ తేదినాడు స్టవ్వుచు ముట్టించుచు వస్త్రమునకు ఒక గుజరాతీ స్త్రీ మరణించెను పంచాయతీవారు విచారణ జరిపి ప్రమాదము జరిగినాసికి అధికముగుచున్నదనియు స్త్రీలు స్టవ్వు ముట్టించుటవల్ల చేయువారు నేరస్థులని నిర్ణయించుటకు చట్టము నొకదానిని తయారు చేయుట ఉచితమనియు పంచాయతీవారు సూచన నొసగిరి

ఒక మహమ్మదీయుడు తానొక మతగురువునని పేరు పెట్టుకొని గ్రామములకు పోయి ప్రజలకు కొన్ని లాటరీ టిక్కెట్లను అమ్ముచుండెను ఎవరికిని గూడ బహుమతులు యియ్యలేదు [illegible] లాటరీ సొమ్ము పనులు చేసుకొని ఆనవ్వులలోనికి నారిపోయెను ఇతని అరెస్టుచేసిరి రంగూను మేజిస్ట్రేటు [illegible] తనకుతాకు క్రమమైన శిక్ష విధించవలెనని అతడు కోరగా [illegible] త్వరితకరించినందున శిక్ష విధించుచున్నని చెప్పి మేజిస్ట్రేటు అతనిని మూడునెలలు జైలుకుపంపెను.

శిక్షలు

[illegible] సత్యాగ్రహము యొక్క [illegible] నేరము చేసిన జైలునుండి వచ్చిన [illegible] పోలీసులు డిసెంబరు ౧౫ వ తేదినాడు అరెస్టుచేసిరి

నవంబరు నెలలో గయాజిల్లాలో మొత్తము ౧౮ మందిని అరెస్టుచేయుబడిరి

అహమదాబాదు గాంధి గారి జన్మోత్సవము లందు పాల్గొన్నందుకు ఇద్దరు స్త్రీలకు ౫ నెలలును ౯ మందియువకులకు ౬ నెలలును శిక్షవిధింపబడెను

బహిష్కారప్రచార సత్యాగ్రహ సందర్భమున ౮ గురు అరెస్టుఅయిరి అయితే వారిలో ఇద్దరిమీదను కేసు తేసు పెట్టిరి

డిసెంబరు ౯ ౧౨ తేదీలలో కలకత్తాలో బహిష్కార ప్రకటన పత్రములను పంచుచున్నందుకు మగ్గురు అరెస్టు చేయబడిరి

బయట ప్లేగు వచ్చియుండగా ఎంస్థానములో ప్లేగు తీవ్రముగా నున్నటు గాద బొంబాయి మొదలగు అనేక పట్టణములు ప్లేగు నివేదికలను జూచినచో ఆసంస్థాన పరిపాలనలో ఈసంవత్సరము ప్లేగు ముందెప్పుడు లేనంత తీవ్రముగ నున్నదని తేలును. (ఇ బ)

కాంగ్రెసు బులెటిన్లను పంచుచున్నందున ఒకకాలేజి విద్యార్థి డిసెంబరు ౧౦ వ తేదినాడు అరెస్టు చేయబడెను. ఊరేగింపు పోలీసు రాజా పద్మనుపోగా ౪ గురు కాంగ్రెసు వాలంటీర్లరెస్టు చేయబడి

జర్మనీయుద్ధమందు బ్రిటిషువారి పటాలములో పనిచేసి యుండిన హీరాసింగు అను ఒక పాఖ్యా సంస్థానపువాడు డిసెంబరు ౧౩ వ తేదీ నాడు భార్యను ౪ సం॥ బిడ్డను చంకనెత్తుకొని బెట్టుకొని కాంగ్రెసు ఊరేగింపులో నడుచుచుండగా పోలీసువారు వారందరిని అరెస్టుచేసిరి

సర్ వాట్సన్ గారి హత్యప్రయత్న సందర్భమున అరెస్టు చేయబడి విడుదలయైన వెంటనే జతేన్ద్రనాథఘోషు సుకుమారసేను, ప్రబోధకుమారఘోషు, సంతోషకుమారభట్టాచారి [illegible] క్రింద అరెస్టుచేయబడిరి త్రిపురలో ఇంకను హరిఘోషునకు యిద్దరు యువకులు డిసెంబరు ౨౩ వ తేది వరకు రిమాండులో నుందురు

కలకత్తాలో పిస్టలు దొంగలని కొందరిని యిద్దరు అరెస్టు చేయబడిరి.

హిందూ మహమ్మదీయ ఐక్య సభ

హిందూమహమ్మదీయ సఖ్యతను కోరుకొందు సభ నాసు నగర ప్రముఖుల డిసెంబరు ౧౨ వ తేది నాడు [illegible] యాని సి ఏ [illegible] పాటిల్ గారి అధ్యక్షతక్రింద సమావేశమైరి

హిందూమహమ్మదీయ సఖ్యమును గూర్చి యుపన్యసించిన తరువాత మద్రాసునందు సఖ్యము కొరకు తాలూకాలలకు పరిస్థితుల నేర్పరచు మార్గము వెదకుటకై ౧౫ మంది హిందూమహమ్మదీయులుగల యొక ఉపసంఘమును నియమించిరి

దిసెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము	రూ 3,36,00,000
వసూలయిన	1,68,00,000
రిజర్వు,	20,00,000

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ 1-0-0 రూ 2-0-0 అంతకగ్గు మొత్తపు ప్రిమియములతో రూ 500లు, రూ 1000లు అగువగల పాలసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కస్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుం డి సబ్బురు చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు.

అబిడ్సురోడు, హైదారాబాదు (దక్కన్) రెసిడెన్సీబజారు, సికిందారాబాదు దక్కన్)

దిస్టార్ ఆఫ్ ఇండియా

ఐ అండు జి అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ మదరాసు

(ప్రస్తుతపు) అవసరములను గురించి ప్రావీణ్యముగల అక్చువెరి ఎం. రా. రా. శ్రీ. కె బి. మాధవ. ఎం. ఏ. ఏ. ఐ ఎ. గా రొసంగిన అభిప్రాయము.

„బాహుళ్యముగు కష్టక సముదాయములకును మధ్య తరగతి జనులకును ఇన్షూరెన్సు ఆఫీసు వ సాయము గలుగ సమసంబ ఈ సెరప్రజలకు నిరీక్షణము ఇన్షూరెన్సు గురించియు నవరణ పు మొదలగు ఆవారోగ్య రక్షణపద్ధతులను గురించియు బోధపరచవలసిన తరుణము ఆసన్నమైయు న్నది. కావున, డాక్టరు పరీక్షలేక శాస్త్రీయముగు స్వల్పవ్యయము పద్ధతులతో విరివియగు ఇండస్ట్రియల్ ఇన్షూరెన్సు స్కీములను ఆచరణలోనికి తేవలసిన అవసరమున్నది"

స్టార్ పాలసియే యీ అవుసరములను పూర్తిజేయుచున్నది

(ప్రస్తుతము) అశాస్త్రీయముగా పనిచేయు చౌకవారు ఇన్షూరెన్సు కంపెనీలు అసంఖ్యాకము లుగా బయలుదేరి ప్రజలను మోసపుచ్చుచున్నవి. గణిత శాస్త్రవేత్తల (అక్చువెరి) యొక్క సహా యమును మతులు లేని యీ కంపెనీల బారినుండి తప్పించుకొనుటకు, ప్రజలకు అవుసరమైయున్నది.

గవర్నమెంటు సెక్యూరిటీలు 1,00,000, సంవత్సర ఆదాయము 1,50,000

ఏజన్సీ షరతులు మిగుల లాభదాయకములు

వివరములకు. **ఛీఫ్ సెక్రటరి హనుమకొండ** నారి ఆఫీసుకు వ్రాయుడు.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

హైదరాబాదు దక్కన్

వడ్డీల వివరము:

కిస్తీదారు సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు

హోమ్ సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు

ఫిక్స్‌డ్ డిపాజిటు కరెంటు ఎకౌంట్లు

(జనవరినుండి జూనువరకు)

కర్లాడు కరెంటు ఎకౌంట్లు

(జూలై నుండి డిసెంబరువరకు)

ఎకౌంట్లు ఒక్కరి పేరనే గాని ఇద్దరి పేర్లలోను తెరువవచ్చును.

ఫిక్స్‌డ్ డిపాజిట్లు తీసుకొనబడును

శేషవివరములకు, బ్యాంకునుండి తెలుసుకొనవచ్చును.

బ్యాంకు ఉదయం 9 గంటలనుండి తెరవబడును.

ఏ. యస్. శాస్త్రి ఎమ్. ఏ. ఎల్ ఎల్. బి. } ఎస్. ఎమ్. ...రం
సెక్రటరీ ఏజంటు.



మలబద్ధము తొలగిపోవును,
కడుపుకు బలమొసంగుటకును
దివ్యౌషధము

మలబద్ధము మీ ఆరోగ్యమును చెరుపును. తలనొప్పి, బలహీనత, ఆజీర్ణము మున్నగునవి కలిగించును. దీని పోగొట్టుకొనుటకు "కాస్టోఫెన్" అయ్యాది విరేచనకారియగు "చాకలెట్" నుపయోగించుడు. ఇది అన్ని భాగములతొలగించుడు అన్నకోశమును. కోష్ఠమును బాగుపరచును. విషపదార్థములను దేహమునుండి తొలగించును.

కాస్టోఫెన్ మెత్తనిదిగను, సురక్షితముగను, పనిచేయును అభ్యాసము లేకుండ చేయునట్టిది. ఇది వాడుటకు అహ్లాదకరముగను, చాక్లెటువలె రుచికరముగను, నుండును అన్ని ఔషధ విక్రయశాలలలో దొరుకును. 3 చాక్లెట్లుగల పాకెటు ...

కాస్టోఫెన్ మానుఫాక్చరింగ్ కంపెనీ (ఇండియా)
పోస్టుబాక్సు నం. 88. కరాచీ
కెమిస్టులందరి వద్దనొరకును.

Castophene ManufacturmeCo (India)
P O B No 88 KARACHI

జ్యోతిష్యము

భవిష్యత్తునుగురించి మీ ముఖ్యప్రశ్నలకు. రు 1-3-0 లు మీ జన్మసంవత్సరము ఫలితము వ్రాయుటకు రు 3-8-0లు అసలు ఫలము వ్రాయుటకు రు 2-8-0 లు జనన కాల సమయము, స్థలము లేక ఉత్తరము వ్రాయవలెను. అవశ్యముగా తెలుపవలయును

చిరునామా:— వి. యస్. ఆచార్య 692/3
రాజా బంద స్వామిబాగ్
హైదరాబాదు (దక్కన్)

స్వదేశీ స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములను స్టార్ ఆఫ్ ఇండియా పెన్సిళ్లను, ప్రింటింగు సామానులు మా వద్ద యెల్లప్పుడు స్టాకులో నుండును. ... పుస్తకములకై ... పాఠశాలలనుండి జిల్లాలనుండి ... ఆర్డర్లను జాగ్రత్తగా ... ఇంగ్లీషులో ... తెలుపు.

ది సెక్యూలర్ స్టోర్సు ...
(మద్రాసు పెన్సిళ్ల ఏజంట్లు)
గౌలిగూడ హైదరాబాదు


ఖుబాయిలు

...

క్రొత్త పద్ధతులు, పుటలు నిబంధనలచే ... మార్పు చేసియున్నాము. ప్రతులు మిగులుట లేదు ... ధరలు తగ్గించియున్నాము. 100 కి రు 2 లు మాత్రమే.

గోలకొండ పత్రికాలయము,
హైదరాబాదు.

ఖమ్మం రావ్ నారాయణజీ అత్తరు వ్యాపారము
పత్తర్‌గట్టి హైదరాబాదు
మా వద్ద అన్ని విధముల స్వదేశీ విదేశీ అత్తరులు ... మొదలగునవి అమ్మబడును.







Regd. No. ౧ ౮ RegNo.M.2185

STAMP

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K Balakrishna Reddy.